ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ హై స్కూల్ మెయిన్ ప్రాంగణ మైదాన ఆవరణలో నగర పాలక సంస్థ, పర్యావరణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరు నా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప శాసన సభ్యులు మాధవి రెడ్డి తొలుత మొక్కలు నాటి మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని భావితరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలన్నారు. వాతావరణం లో సమతుల్యతను పాటించకపోతే అనర్ధాలకు దారితీస్తుందని అన్నారు. మానవ అవసరాలను తీర్చుకుంటూ పర్యావరణాన్ని కూడా కాపాడాలని అన్నారు. ప్రకృతిని నష్టపరిచే చర్యలు చెయ్యరాదని అది ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ప్రకృతిని జాగ్రత్తగా -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 21, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

జమిలిపై టిడిపి, వైసిపి వైఖరి వెల్లడించాలి

- సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు

విశాలాంధ్ర-రాయచోటి: జమిలి ఎన్నికలు దేశానికి, ప్రజలకు నష్టదాయకమని జమిలిని ఐక్యంగా తిప్పికొడదామని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ జమిలి ఎన్నికల విధానాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిందని, ఇది దేశంలోని ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో దీన్ని ముందుకు తెచ్చారని అన్నారు. దేశంలో విభిన్న జాతులు కులాలు, మతాలున్నందునే ఫెడరల్ వ్యవస్థను తెచ్చారన్నారు. రాష్ట్రాల్లో ఒకవేళ ప్రభుత్వాలు కూలినా వెంటనే ఎన్నికలు జరిపే పరిస్థితి ఉండబోదన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం పోతుందని చెప్పారని, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారో తెలియదా అన్నారు. ఐదేళ్లలో నిరుద్యోగం, ధరలు పెరిగాయని, వాటిని నియంత్రించ డానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. నష్టదాయకమైన జమిలి ఎన్నికలపై టిడిపి, వైసిపి తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు నష్టం జరుగుతుందని తెలిసినా మోడీ భయంతో ఈ రెండు పార్టీలు మౌనంగా ఉన్నాయన్నారు. వాస్తవానికి దేశంలో బిజెపి, జెడియు తప్ప ఎవరూ అంగీకరించలేదన్నారు. 50 శాతానికి -3లో

మీటర్ రీడింగ్‌లో మాయాజాలం

విశాలాంధ్ర-రాయచోటి: వేసవికాలం తలపిస్తున్న ఎండ తీవ్రతతో అదే స్థాయిలో విద్యుత్ వాడకం కూడా అధికమైంది. అందువల్ల కరెంటు బిల్లు వేసవికి మించి వస్తుంది. సాధారణ పరిస్థితుల్లో ఇళ్లలో ఒక ఫ్యాన్ వాడుకునే వాళ్ళు ప్రస్తుత వాతావరణంలో రెండు మూడు ఫ్యాన్లు కొందరు ఏసీలు ఉపయోగిస్తున్నారు. రీడింగ్ ఒక్కొక్క స్థాయి యూనిట్లు వాడకాన్ని బట్టి రేట్లు పెరుగుతూ ఉంటుంది. ప్రస్తుతం విద్యుత్ అధికారులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా సామాన్య ప్రజల నుంచి వారికి తెలియకుండానే అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్నారు. అందువల్ల వినియోగదారుడు అధిక మొత్తం బిల్లు చెల్లించాల్సి వస్తుంది. ఇదేమని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే అధికారులు లేరు. సామాన్య ప్రజలకు భారం పడుతున్నా ఎవరికి చెప్పాలో తెలియని దుస్థితిలో వినియోగదారులు ఉన్నారు. ప్రస్తుతం కరువు విలయతాండవం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో మోల్గే నక్కపై తాటికాయ పడ్డ చిందంగా కరెంటు బిల్లుల వినియోగదారుల పరిస్థితి తయారయింది. అసలే కరువు పరిస్థితులు ఆపై కరెంటు బిల్లుల మోత మోగుతుంది. ఇప్పుడు మరో కొత్త సమస్య వచ్చింది విద్యుత్ వినియోగదారులకు ఎప్పుడు వచ్చే బిల్లులు కాకుండా ఇప్పుడు వచ్చే బిల్లులో ఒక యూనిట్ అదనంగా వస్తుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఒక్కు యూనిట్ తేడాతో బిల్లు పెరిగి సామాన్య ప్రజలకు అధిక భారం పడుతుంది. సామాన్య ప్రజలకు తెలియకుండానే వాళ్ళ దగ్గర నుంచి అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తున్నారు. మీటర్‌లో ఉన్న రీడింగ్‌కి వాళ్లు రీడింగ్ తీసి ఇచ్చిన బిల్లుకి సంబంధం లేకుండా ఉంటున్న ఏ ఒక్క అధికారి ని ఇదేంటని ప్రశ్నించిన ఏ ఈ దగ్గర నుంచి డిఇ వరకు ఏ ఒక్క అధి కారి ఈ విషయంపై సమాధానం చెప్పడానికి నిరా కరిస్తున్నారు. రీడింగ్ తీసే సిబ్బం ది మాత్రం మాకు అధికారులు ఇచ్చిన పద్ధతి ప్రకారమే రీడింగ్ తీస్తున్నాం మీరు ఏదైనా ఉంటే అధికారులకు తెలియపరుచుకోండని నిర్లక్ష్యపు సమాధానం తప్ప వాళ్ల దగ్గర నుంచి వినియోగదారులకు ఎటువంటి ఉపయోగ కరమైనటువంటి సమాధానం లేదు.

అధికారులను ఎన్నిసార్లు ఫోన్లో సంబంధిత విషయాన్ని తెలియపరచడానికి ప్రయత్నం చేసిన ఏ ఒక్క అధికారి ఫోన్లో జరిగిన విషయాన్ని వినడానికి కూడా అందుబాటులో లేరు. యూనిట్ తేడాతో సామాన్య ప్రజలు తెలియకుండా జరుగుతున్న మోసాన్ని ఎవరికి చెప్పాలో నేడు అర్థం కాని స్థితిలో వినియోగదారుడు కొట్టుమిట్టాడుతు న్నాడు. ఒక్క యూనిట్ వాడకం పెరగడం వల్ల వచ్చే బిల్లు వల్ల కలిగే నష్టం అధికారులకి అటు ప్రభుత్వానికి తెలిసి జరుగుతుందా అనేది నేడు వినియోగదారుడికి అర్థం కాని విషయం గతంలో రీడింగ్ తీసిన సందర్భాల్లో వివిధ రకాల మీటర్లు వాడుకలో ఉన్న సహజంగా ప్రధానంగా ఒక రీడింగ్ తప్ప ప్రక్కన ఉన్న అంకెని పరిగణలోకి తీసుకొని వారే కాదు. కానీ నేడు ప్రక్కన ఉన్న అంకెల ఆధారంగా చేసుకుని అది ఎంత ఉంటే మాకేంటి మా మీటర్లో తీస్తున్న -3లో

చర్చలు విఫలం .. సమ్మె ను కొనసాగించిన పిహెచ్‌సి వైద్యులు

జీవో నంబర్ 85 రద్దుకు డిమాండ్

విశాలాంధ్ర-కడప : ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 85 ను రద్దు కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం చేపట్టిన ఆందోళనపై ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో వారు తమ నిరసనలను కొనసాగించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 10 నుంచి జిల్లాలోని అన్ని పీహెచ్సీల వైద్యుల దశలవారీ ఆందోళనలు చేపడుతున్నారు.బుధవారం ప్రభుత్వం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ఉన్నాయని ప్రభుత్వం చెప్పినా అవి సానుకూలంగా లేవంటూ వైద్యులు ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించారు. తమ ప్రాథమిక డిమాండ్ అయిన జీఓ 85 రద్దు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. శుక్రవారం నుంచి మూడు రోజులు డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన , 23న చలో విజయవాడ చేపడుతున్నట్లు ఏపీ పీహెచ్సి డీఏ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా జిల్లాలోని అన్నీ పీహెచ్సిల వైద్యులు కడప డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీహెచ్‌సీడీఏ జిల్లా అధ్యక్షులు డా రాఘవేంద్ర , జనరల్ సెక్రటరీ డా వినయ్ కుమార్, కోశాధికారి డా. మొహమ్మద్ తాహా, ఇతర పీహెచ్సి వైద్యులు పాల్గొన్నారు. జీఓ 85 ఉపసంహరణతో పాటు సకాలంలో పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు వంటి తమ సేవలకు సంబంధించిన ఇతర డిమాండ్లతో ఏపీపీహెచ్‌సీడీఏ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

మార్నింగ్ విజిట్‌లో కమిషనర్ నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ వై. ఓ. నందన్ మార్నింగ్ విసిట్‌లో భాగంగా రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు పారిశుద్ధ విభాగ అధికారులతో కలిసి సందర్శించారు.రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో రోడ్ల సౌకర్యాన్ని సజావుగా నిర్వహించడానికి శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులకు తగిన చర్యలు -5లో

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి...

విశాలాంధ్ర వల్లూరు : గుండెపోటుతో ఉపాధి కార్మికుడు మృతి చెందిన సంఘటన వల్లూరు మండలం పెద్దపుత్త గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పెద్దపుత్త గ్రామానికి చెందిన పెద్ద గంగులయ్య (68) ఉపాధి హామీ చట్టంలో భాగంగా గ్రామ సమీపం లోని చెరువు వద్ద పని చేస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయారు. గమనించిన సహచర కార్మికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో మరణించినట్లు పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా అందాల్సిన పరిహారం నిమిత్తం ప్రతిపాదనలు పంపిస్తామని అధికారులు తెలిపారు. ఎంపీడీవో జయశ్రీ ,ఏపీవో సుధారాణి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర- నందలూరు: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో సౌభాగ్య మ్మ పేర్కొన్నారు. శుక్రవారం టీవీ పురం గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బయన బోయిన లక్ష్మీదేవి, బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్ ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భం గా ఎంపీడీవో సౌభాగ్యమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దిలీప్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ తులసి, పాల్గొన్నారు.

వైద్య సేవల ప్రగతిలో 'ఏ-గ్రేడ్' సాధించిన కడప జిల్లా

విశాలాంధ్ర -కడప : ఆగస్టు నెలలో ప్రజలకు వైద్య సేవలు అందించుటలో వైయస్సార్ కడప జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలకు వచ్చి వైద్య సేవలు తీసుకున్న వారు (ఔట్ పేషెంట్), చికిత్స కొరకు ఆసుపత్రిలో చేరిన వారు (ఇన్ పేషెంట్), ఆసుపత్రిలో జరిగిన సాధారణ ప్రసవములు, ల్యాబోరేటరీ లలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకున్న వారు మరియు తాత్కాలిక కుటుంబ నియంత్రణ గర్భనిరోధక సాధనములు(ఐయూసిడి) వేయించుకున్న వారి సంఖ్యను బట్టి, ఆరోగ్య సేవలను అందించుటలో ఆంధ్ర రాష్ట్రములో వైఎస్సార్ కడప జిల్లా మాత్రమే గ్రేడింగ్ లో "ఏ-గ్రేడ్" (ప్రథమ స్థానం) సాధించినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న వైద్యులు మరియు వైద్య సిబ్బందికి అభినందనలు తెలుపుతూ, ఇలాగే వైద్య సేవలను రాష్ట్ర ప్రగతి సూచికలో ప్రథమ స్థానంలో ఉండేలాగా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలియచేశారు.

కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- లింగాల: దృష్టి లోపం నివారించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కంటి పరీక్షల వైద్యనిపుణులు సుధాకర్‌రెడ్డి కోరారు. లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల లో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షల నిపుణులు సుధాకర్ రెడ్డి చే విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్యం పౌష్టికాహారం తీసుకుంటూ ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ మానేస్తే దృష్టి లోపం సమస్యలు రావని, తద్వారా చదువులో రాణించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయడం, పాఠశాలకు, గురు వులకు పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చిన వారవుతారన్నారు. ప్రిన్సిపల్ సత్యవతమ్మ దృష్టి లోపం ఉన్న విద్యార్థినిలకు ప్రభుత్వం కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి నరసమ్మ, రాజు, ఏఎన్ఎం స్వర్ణ,హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి,ఆశ కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వెన్నుదన్నుగా సీఎం చంద్రబాబు: బిటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: ముఖ్యమంత్రి ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. సింహాద్రి పురంలో శుక్రవారం అధికారులు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక చక్కటి ఫలితాలను అందిస్తోందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీ పేరిట 16437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నా రన్నారు. పింఛన్ ఒకేసారి వెయ్యి రూపాయల వరకు అంటే నెలకు రూ. 4వేలు చొప్పున వినియోగదారుడి ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నారని తెలిపారు. బుడమేరు కాల్వ ఉధృతి కారణంగా వరదలు సంభవించాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో విజయవాడ వరద బాధితులను ముఖ్య మంత్రి చంద్రబాబు, పలువు రు మంత్రులు దగ్గరుండి ఆదు కోవడం యావత్‌జాతి గర్విస్తోందన్నారు. కార్యక్ర మం లో ఎంపీడీవో కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో: తొండూరు మండల పరిషత్ సభా భవనంలో శుక్రవారం అధికారులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమా నికి టిడిపి మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా హాజరయ్యారు. వంద రోజుల పాలనలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను శివ మోహన్‌రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, సాయికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పెద్దమండ్యెం : మండలంలోని కస్తూరి భా గాంధీ బాలికవిద్యాలయంలో శుక్రవారం స్వచ్ఛత హి సేవకార్యక్రమంలో భాగంగా గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు లో భాగంగా సిద్దవరంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కళాశాలలో మొక్కలను నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురించి విద్యార్థులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమం గురించి ఎంపిటీసీ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా మరియు పచ్చదనం పరిశుభ్రత వలన స్వచ్ఛమైనా గాలి ఉంటుందని తెలిపారు అందుకు ప్రతి రోజు మొక్కలకు నీరు పోసి వాటిని జాగ్రత్తగా చూసుకో వాలని ఆయన తెలిపారు ఈ కార్య క్రమం లో ఎంపీడీఓ శ్రీధర్ ఏపీఓ.మురళి, సర్పంచ్ విజయకుమారి కాస్తూరిభా గాంధీ బాలిక. విద్యాలయం ఉపాధ్యాయులు మరియు గ్రామదికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రతి పంచాయతీల పరిధిలో మొక్కల సంరక్షణతోనే మానవమనుగడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని స్వచ్ఛంద స్వచ్ఛ భారత్ వారి గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రతి పంచాయతీ పరిధిలో స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని చేపట్టి పంచాయతీ కార్యదర్శులు ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠంటౌన్ పరిధిలో ఆలయ పరిధిలో ఉత్తరం వైపు ఉన్న వంకను శుభ్రపరిచారు. గతంలో కోటి 30 లక్షలు రూపాయలతో కాలువ పనులను చేపట్టడం జరిగిందని కొంతమంది అంగడి యాజమాన్యం చెత్త చెదారం వేయడంతో కాలువ బూడిపోవడం జరిగిందని అయితే పరిశుభ్రంగా ఉండే దుకు యంత్రాలతో శుభ్రం చేసి అంగడి యాజమాన్యా లకు నోటీసులను అందించేందుకు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. చెత్త చెదారా న్ని కాలువలో వేసేవారికి అపరాధ రుసుము విధి స్తామన్నారు.

ఎయిడ్స్,టీబీ,కుష్టి వ్యాధుల పై అవగాహన

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలం పరిధిలోని మడితాడు పంచాయతీ మడితాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మీకు తెలుసా అనే నినా దంతో ఎయిడ్స్ పై డాక్టర్ అల్లా వలి అవగాహనా కల్పిస్తూ అలైంగిక అక్రమ సంబంధాలు,కలుసిత సూదులు,రక్త మార్పిడి,తల్లి ద్వారా బిడ్డకు ఎయిడ్స్ వస్తుంది. అలాంటి అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని పరీక్ష వివరాలు గోప్యంగా ఉంచుతారని. నిర్ధారణ అయితే ఆర్ట్ మందులు తీసుకొంటే జీవిత కాలం పెంచుకోవచ్చని చెప్పారు. యన్.వీరన్నారాయణ మాటాడుతూ రెండూ వారాల దగ్గు,సాయంకాల జ్వరం ఛాతిలో నొప్పి, దగ్గినపుడు గళ్ళతో పట్టు రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి మంద గించడం ఈ లక్షణాలు ఉంటే టీబీగా అనుమా నిం చవచ్చు.గళ్ళ పరీక్ష చేసు కుంటే జబ్బు నిర్ధారణ యితే ఉచితంగా 6 నెలలు హాస్పిటల్ లో మందులు ఇస్తారు. కుష్టి వ్యాధి గురుంచి మాట్లాడుతు స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే లేప్రోజీగా అనుమానించావచ్చు నిర్ధారణ అయితే 9మరియు 12 నెలలు ఉచితంగా మందులు. ఇస్తారు మందులు సరిగా వాడక పోతే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది. ఈకార్యక్రమం లో లక్ష్మి ప్రసన్న,శశికళ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రయాణీకుల సమస్యల పరిష్కారం కోసం శనివారం స్థానిక డిపో నందు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం రామకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రయాణీకులు వారి సమస్యలను 9959225780 సెల్ నంబరును సంప్రదించాలన్నారు. ప్రయాణికులు వారి సమస్యలను 9959225780 నెంబర్ కు తెలియజేయ వచ్చన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పులివెందుల: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పచ్చదనం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణా బాధ్యత చేపట్టాలన్నారు. అవి వృక్షాలుగా అవతరిస్తే బహుళ ప్రయోజనాలు కల్పిస్తాయ న్నారు. అంతేకాకుండా వర్షాలు కూడా బాగా వస్తాయని, తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల రైతులకు కూడా ఉపయోగంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా భావితరాల వారికి చక్కటి వాతావరణాన్ని అందించిన వారమవుతాయని వారు వెల్లడించారు. కాగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్కూల్ పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అలాగే బాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్ నందు స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు.

ప్రారంభమైన మన మంచి ప్రభుత్వం కార్యక్రమాలు

విశాలాంధ్ర -వేముల: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాల గురించి పరిపాలన నుంచి ప్రతి ఒక్కరికి తెలియ పరచడానికి ఈ మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వేముల ఎంపీడీవో శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీల తో పాటు ప్రతేక అధికారులు పాల్గొంటారు. అలాగే గ్రామా స్థాయి రాజకీయ నాయకులను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. వేముల మండలంలో శుక్రవారం వేల్పులలో నిర్వహించారని అలాగే 21న దుగ్గన్న గారి పల్లి , పెద్ద జూటూరు, చింతల జూటూరు, 23న పెండ్లూరు పేర్నపాడు, గొల్లల గూడూరు 24 న నల్లచెరువు పల్లి, కొండ్రెడ్డిపల్లి , 25 న వేముల,వి కొత్తపల్లి ,గొందిపల్లి 26 న చాగలేరు ,మబ్బుచింతల పల్లి, కణం కింద కొట్టాల, మీది పెంట్ల పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

కోడూరులో ఇదిమంచి ప్రభుత్వం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామం లో శుక్రవారం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులుపూర్తి చేసుకున్ననేపథ్యంలో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండలప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి,ఎంపిడీఓ భాగ్యలక్ష్మీ, గ్రామసర్పంచ్ కొత్తపు వాసుదేవ రెడ్డి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని జగదీశ్వరి, ఇతర అధికారులు, సచివాలయ,ఉపాధిపథకం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నా రు. ప్రభుత్వం ముద్రించిన వందరోజుల ప్రగతితో కూడిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీచేశారు.

గుడిసెకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

విశాలాంధ్ర- బద్వేల్ : గోపవరం మండలం లోని సంగ సముద్ర గ్రామాల్లో ఈర్ల రోశయ్య పొలంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి గుడిశ కు నిప్పు పెట్టడంతో వెంటనే ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేసి మంటలను అదుపు చేయడం జరిగింది. దీని వలన భూమి లో ఉన్న బోర్లు నాగర్లు యూరియా పాస్పోర్ట్ ఆరు సంచులు కంచ కర్ర సామాన్లు వంటి పరికరాలు మొత్తం ఖాళీ బూడిద అయిపోయాయని సుమారు లక్ష రూపాయలు దాకా ఆస్తి నష్టం కలిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

ఇది మంచి ప్రభుత్వంలో గ్రామ సభలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో 20వ తేదీ నుండి 25 వరకు గ్రామ సభలు నిర్ణయించడం జరుగుతుందని ఎంపీడీవో వెంగముని రెడ్డి తెలిపారు.అందులో భాగంగానే నేలటూరు పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులతో ప్రజలతో కలిసి వంద రోజుల్లో ఆరు సంక్షేమ పథకాలను అమలకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే గ్రామ సభల ద్వారా ప్రజలకు సభద్వారా తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, పూజ, శివ యాదవ్, మన్యం రవిశంకర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, శివారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి రమణ మున్నయ్య సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్ ప్రజలు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – జమ్ములమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలన మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మీకు తెలుసా ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ – 2024 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికం గా సంక్రమించే అంటూ వ్యాధుల గురించి సమాచారాన్ని అందిం చేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె.వేదవతి, బి.మేరీ, సుబ్బలక్ష్మమ్మ, ఓబుల్ రెడ్డి,సీఈఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శోభ,సుమతి, భారతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్న పాలనకు 100రోజులు పూర్తి

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రజలు కోరుకున్న పాలనకు 100రోజులు పూర్తి అయిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని దొరసానిపల్లె గ్రామ పంచాయతీ నందు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులతో కలిసి ప్రజలకు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి వివరించారు. అనంతరం దొరసానిపల్లె కూడలిలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన సంధర్భంగా జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వం ఇష్టారాజ్యం గా అప్పులు చేసిందని అయినప్పటికి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలు పెంచి ఒకటవ తేదిన ఇవ్వడం జరుగు తుందన్నారు. యువతకు అండగా నిలుస్తూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. తమ మేని ఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, తేదేపా నియోజకవర్గ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు పాతకోట భాస్కర్ రెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి, జనసేన, బీజేపి నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం నిధికి విరాళం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : విజయవాడలో భారీ వరదలకు సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఆదుకోవడానికి మేమున్నామంటూ తెలుగుదేశంపార్టీ చిట్వేల్ మాజీ మండలాధ్యక్షులు లారీ సుబ్బరాయుడు మానవత దృక్పథంతో ముందుకు వచ్చి విజయవాడ రాష్ట్ర పరిపాలన భవనం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతికి 50,000 రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వరదల వల్ల ప్రభావితమైన ప్రజల జీవితాల్ని మెరుగు పరచడంలో లారీ సుబ్బరాయుడు సహకారం కీలకమని ఇలాంటి వారిని గుర్తించు కుంటామని ముఖ్యమంత్రి అభినందించారు.ముఖ్యమంత్రి కి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో బాలు రామాంజనేయులు, కాటూరు నరసింహులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

.. మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి)రేటింగ్ ఎలా ఉంటే అలానే బిల్లు కట్టాలి అని నేడు సమాధానం వినపడుతుంది. ఇలాంటి అధికారికంగా జరిగే దోపిడీ ఏనాడు తెరపడుతుందో నేడు ఎవరికి అర్థం కాని రీతిలో ఉంది. ప్రతి ఒక్క కరెంట్ మీటర్లు ఒక్కొక్క యూనిట్ తేడా వల్ల పెరిగే బిల్లు ప్రతి గ్రామ గ్రామాల్లోనూ విద్యుత్ శాఖ అధికారులకు లక్షల్లో వసూలు చేస్తుంది. ఈ దందా ఎప్పుడు తెరపడుతుందో ఎవరివల్ల తిరపడుతుందో నేడు వినియోగదారుడికి అర్థం కాని విషయం నాకు మిగిలింది. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు ఇలాంటి బిల్లులపై పరిశీలించి వినియోగదారులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.

.. వైఖరి వెల్లడించాలి

(మొదటి పేజీ తరువాయి) పైగా జనాభాకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సుదీర్ కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణానికి హాని కలిగించే నల్ల పొడర్‌ను అరికట్టాలి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మల మడుగు మండల పరిధి లోని అంబవరం పంచాయతీ లోని చిటిమిటి చింతల గ్రామ సమీపంలో బ్రహ్మిణి స్టీల్ ఫ్యాక్టరీ కొరకు నిర్మించిన కార్యాలయ సమీపంలో యదేచ్ఛగా పర్యా వరణానికి ముప్పు వాటిల్లే విదంగా ఇతర జిల్లాల నుండి పెద్ద పెద్ద లారీ లతో తెచ్చిన నల్లగా ఉన్న పౌడర్ ఎటువంటి అనుమతులు లేకుం డా ఇక్కడికి తెచ్చి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా రనీ దీనితో తాము చాలా ఇబ్బందులు పడుతున్నా మని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రబ్బరు, టైర్లు వంటి వాటిని కాల్చగా వచ్చిన పౌడర్ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి తెప్పించి ట్యాంకర్లకు లోడింగ్ చేస్తూ సిమెంటు ఫ్యాక్టరీలకు తరలిస్తున్నా రని తెలిపారు. దీంతో పచ్చగా ఉండాల్సిన ఈ కొండ ప్రాంతం మొత్తం నల్లటి రబ్బర్ పొడర్తో నిండి పోయింది. ముఖ్యంగా ఈ రబ్బర్ పౌడర్ సిమెంట్ ఫ్యాక్టరీలలో రాయిని కాల్చడానికి ఉపయోగిస్తారని తెలుస్తోంది. ఈ చిటిమిటి చింతల గ్రామంలో ఈ రబ్బరు పొడర్ వల్ల త్రాగునీరు కాలుష్యమై రోగాల బారిన పడతామని భయాందోళనకు గురి అవుతున్నా రు. ఇక్కడ జరిగే లోడింగ్ ప్రక్రియ ఆపాలని ఎంత చెప్పి నా వారు వినడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇంత జరుగు తున్నా సంబంధిత రెవెన్యూ శాఖ, అటవి శాఖ అధికారులు ఎవ్వరు కూడ ఈ ప్రాంతం వైపు తొంగి చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతాన్ని కాలుష్యకోరల నుండి కాపాడి తమకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా రక్షించాలని పలువురు స్థానిక ప్రజలు, చుట్టుపక్కల ప్రజలు కోరుకుంటున్నారు.

అన్నాక్యాంటీన్ తనిఖీ

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం మున్సిపల్ కమిషనరు రాముడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటకాల రుచిని గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రజలు అన్నాన్ని వృధా చేయకుండా తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.లోకేష్ పాల్గొన్నారు.

అమ్మవారిపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం అమ్మవారి పల్లి లో గురువారం రాత్రి గోపినేని పాపయ్య (27) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు పాపయ్య 10 సంవత్సరాల కిందట బుజ్జమ్మని మహిళతో వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు కుమారుడు కుమార్తె ఉన్నారు. అయితే భార్యయే భర్తను చంపించి ఉంటుందని పాపయ్య బంధువులు ఆరోపిస్తున్నారు. ఆత్మహత్య మరి ఏమైనా కారణాలు ఉన్నాయని పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత కేసు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ చెప్పారు.

స్వచ్ఛతహి సేవ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : స్థానిక ప్రకాశ్ నగర్ ఎంపిపిఎస్ పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛతహి సేవ 2024కార్యక్రమంలో భాగంగా శుక్రవారంమొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిశివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మీ, ఉపాధ్యా యురాలు ఉమాదేవి, ఎస్ఎంసి చైర్పర్సన్ నాగవేణి,వైస్‌చైర్పర్సన్ సుకన్య, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి

విశాలాంధ్ర – చెన్నూరు : అందరం ప్రశాంతమైన గాలిని పిల్చాలంటే ప్రతి ఒక్కరం చెట్లను పెంచాలని, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. ఎంపీపీ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఈవోపీఆర్డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వీఆర్వో భాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల లడ్డుపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : తిరుపతి లడ్డుపై అసత్య ప్రచారాలు ఏమాత్రం సరికాదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ విభాగం ఉప్పలపాటి యోబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజుల క్రితం తిరుపతి లడ్డుపై అసత్య ప్రచారాలు చేయడం తగదు అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మెడికల్ సీట్లు తగ్గింపు విషయం పై దృష్టి పెట్టడంతో ఆ విషయం పక్కదోవ పట్టించేందుకు తిరుపతి లడ్డు పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తిరుపతి లడ్డు తయారీ విధానం పై గత ఐదు సంవత్సరాలుగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎందుకు మాట్లాడ లేదని ఆయన ప్రశ్నించారు. కాబట్టి ఇంతటితో దుష్ప్రచా రాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మానుకోవా లని హితవు పలికారు. ప్రభు త్వం ఏర్పడి 100 రోజులు పాలనలో మీ అపజయాలు కప్పిపుచ్చుకు నేందుకు ఇటువంటి డైవర్ట్ పాలిటిక్స్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సేవ చేసి సూపర్ సిక్స్ ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని మద్దిరెడ్డి పల్లె, ఎస్సీ గ్రామానికి సోమిరెడ్డి పల్లె పుల్లయ్య మరియమ్మ చిన్న కుమారుడు, సోమిరెడ్డి పల్లె సింహాలు రాయుడు (37) కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం గడిపేవాడు. మృతునికి నలుగురు సంతానం, ముగ్గురు అమ్మాయిలు ఒక అబ్బాయి, అయితే గురువారం రాత్రి మఠం టౌన్ పరిధిలోనే మల్లెపల్లె రోడ్డు కాలువ సమీపంలో మృతి చెంది ఉన్నట్లుగా సమాచారం కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గ్రామానికి తరలించి మృతుడు భార్య ముగ్గురు పిల్లలు మృతుడు తల్లి మరియమ్మతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సెలవుల్లో ఎస్సై చంద్రశేఖర్ వెళ్లడంతో మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ సమాచారం ఇవ్వడంతో సీఐ విచారణ దర్యాప్తు చేపడుతు న్నారు. మృతదేహాన్ని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సింది ఉంది.

'ఫ్రైడే డ్రైడే' ద్వారా దోమల నియంత్రణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బికోడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో ప్రతి "శుక్రవారం" జరుగుతున్న, "డ్రై డే " కార్యక్రమాన్ని పరిశీలించేదానికి, ఈ ఏరియాలో ఉన్నటువంటి, మలేరియా, డెంగ్యూ, కేసులను వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, పరామర్శించేందుకు జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా, దోమకాటు వలన వచ్చు వ్యాధుల గురించి ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు జ్వరము,మొదలగు, కీటక జనిత వ్యాధులపై, తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియూ, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి ప్రదేశాలు, వాటి యొక్క నివారణ చర్యలు, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి. నరసింహా రెడ్డి, సబ్ -యూనిట్ ఆఫీసర్, పోరుమామిళ్ల, శివశంకర్ రెడ్డి, హెచ్ఈఓ, డీఎంఓ ఆఫీస్, కడప, సీహెచ్ఓ నాగమణి, పీహెచ్ఎన్ ఎబి పుష్పాంజలి, యుడీసీ రామచంద్ర, హెల్త్ సూపర్ వైజర్ జాన్ విలియం, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సస్, వేదవతి, సునీత, ల్యాబ్ టెక్నీషియన్, చంద్రశేఖర్, ఏఎన్ఎం కె. కుమారి, భారతి,ఫార్మసిస్ట్, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు,రమాదేవి, దుర్గమ్మ, ఆశీర్వాదమ్మ పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వంను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటయి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నేటి నుండి నిర్వహించు మన ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమకు సంబంధించిన వినతులను సభలలో అందజేసి తక్షణ పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. 21న శనివారం మదనపల్లి పట్టణం దేవలం వీధి పరిధిలోని మాలిక్ ఫంక్షన్ హాల్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, 23 వ తేదీ సోమవారం పోతబోలు సచివాలయం, 24వ తేదీ నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి సచివాలయం, 25వ తేదీ రామసముద్రం మండలం ఆర్ నడింపల్లి సచివాలయం, 26వ తేదీ మదనపల్లి గ్రామీణ మం డలం సిటిఎం-2 సచివాలయ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు తమకు సంబంధించిన వినతులను అందజేసి తక్షణ పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాదెళ్ల శివన్న , సంగం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, సంషీర్, నవీన్ చౌదరి, సుధాకర్ మునిసిపల్ కమిషనర్ ప్రమీల పాల్గొన్నారు.

వీధి కుక్కలతో బెంబేలు!

విశాలాంధ్ర-గాలివీడు: పట్టణంలో ఎటు చూసినా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ బెంబేలెత్తుస్తున్నాయి.గాలివీడు గేటు నాలుగ్గోడ్ల కూడలి,హైస్కూల్ సర్కిల్,బస్టాండు వరకూ ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.చీకటి పడితే చాలు ద్విచక్ర వాహనాలను వెంబడిస్తూ దాడికి పాల్పడుతున్నాయి.దీంతో వాటినుండి రక్షించుకునే ప్రయత్నంలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల భారిన పడుతున్నారు.మరోవైపు స్కూల్ విద్యార్థులు,వృద్ధులు,మహిళలు రోడ్లపైకి రావాలంటే వణికి పోతున్నారు. దీనికి తోడు ఇతర ప్రాంతాల నుండి తీసుకు వచ్చిన సునాకలను సైతం పట్టణంలో వదిలి వెళ్లడంతో గ్రామసింహాల తో జాతరను తలిపి స్తోంది. నగరం లో దా దాపుగా 200 సునాకలు అటూ ఇటుగా సంచరి స్తున్నట్లు అంచనా,ఏ వీధిలో చూసినా ఏ మార్గంలోకి వెళ్లినా గ్రామసింహాలు దర్శనమిస్తు న్నాయి. చిన్నారులను చూస్తే చాలు సునకాల సేన వెంటపడుతూ భయభ్రాం తుల కు గురిచేస్తున్నాయి.ఇప్పటికే పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మండలంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమం

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం నందు స్వచ్ఛతహి సేవ2024 ప్రోగ్రాంలో భాగంగా 4వ రోజు శుక్రవారం సిద్ధవటం గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాంటేషన్ డ్రైన్స్ లో భాగంగా సిద్ధవటం గ్రామ సర్పంచ్ ప్రతినిధి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు పచ్చదనంగా ఉండే విధంగా స్వచ్ఛతహి సేవా కార్యక్రమం గ్రామ గ్రామాన పంచాయతీలు అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు పెట్టడం పల్లె ప్రాంతాల అభివృద్ధికి నాంది పలుకుతుందని పచ్చదనమే పల్లె ప్రాంతాలలో కొత్త హంగులతో వికసిస్తుందని కాలుష్య నివారణకు మొక్కలు పెంచడం మన అందరి బాధ్యతగా తీసుకోవాలని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి కార్యక్రమాలు గ్రామ పట్టణ అభివృద్ధికి నాంది పలుకుతుందని గత వైసిపి ప్రభుత్వం లో ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడైనా చూసారా అంటూ ఎంతసేపు జగనన్న పేరు చెప్పుకుంటూ ప్రచారాలు ఆర్భాటాలు తప్ప చేసింది ఏమీ లేదంటూ ఆయన అన్నారు. గ్రామపంచాయతీ నందు చెత్తను క్లీన్ చేయడం జరిగిందని అన్నారు. అలాగే శానిటేషన్ వర్కర్లకి ప్రభుత్వ స్కీం గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్, సచివాలయ సర్వేయర్ పురు షోత్తం ఫీల్డ్ అసిస్టెంట్ భారతి ఆరోగ్య కార్యకర్త,విద్యార్థులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చీకటిమయంలో పడేస్తున్న ఎయిడ్స్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రపంచంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన లేని యువతి యువకులను చీకటిమ యంలో పడేస్తుందని రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.శంకరయ్య అన్నారు. రాయచోటి పట్టణం బాలికల జూనియర్ కళాశాలలో శు క్రవారం పిసిఎస్ఎస్ -టీఐ స్వచ్ఛంద సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పిసిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకు తెలుసా కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శంకరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడా నికి అనేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. సమావేశంలో పిసిఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టీ.స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలు ఆమె విద్యార్థులకు వివరిం చారు. సుఖ వ్యాధుల యొక్క వివరాలు నివారణ మార్గాలు ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు పిసిఎస్.ఎస్ సిబ్బంది సుజాత జ్యోతి, తనూజ,పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో ఉన్నటువంటి మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టణ పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిడుతూరు ప్రసాదు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్,కార్యదర్శి ప్రతాప్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీ నందు పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పండుగ జాతీయ సెలవు దినాలను పూర్తిగా అందించాలని అన్నారు. అలాగే మహిళా కార్మికులకు ఐదు రోజుల ప్రత్యేక సెలవు దినాలు మంజూరు చెయ్యాలని తెలిపారు. జాతీయ సెలవు దినాలలో పూర్తిగా సెలవు ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. గత తొమ్మిది నెలల క్రితం మరణించినటువంటి పరిశుద్ధ కార్మికులు సుగుణయ్య ,విజయ రాజులకు వెంటనే ఎక్స్గ్రేషియా అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాకోబు, మురళి, రాజేష్, జయపాల్, దాసు, శేఖర్, వినోద్, పద్మావతమ్మ, పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వంపై ప్రచారం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకొని మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందిందని స్పెషల్ ఆఫీసర్ శాంతమ్మ ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు మంచి ప్రభుత్వం స్వచ్ఛత హి కార్యక్రమాలు శుక్రవారం మంటపంపల్లె కొనరాజుపల్లె లో నిర్వహించారు. మంచి ప్రభుత్వం పై ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. స్వచ్ఛత ఈ కార్యక్రమంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణమ్మ ఈఓఆర్డి కుమార్ రంగయ్య వెలుగు ఏపీ నాగార్జున నాయుడు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి, శివసేన నాయకులు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-పులివెందుల: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి శివసేన నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ పులివెందుల నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి శివసేన నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఇకమీదట ఇలాగే రాహుల్ గాంధీ పై అసంబద్ధ ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం దుర్మార్గం: వైసీపీ

విశాలాంధ్ర–పులివెందుల: దేవుడిని కూడా చంద్రబాబు రాజకీయాలకు వాడుకోవడం దుర్మార్గమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి వైకాపా నాయకులు నాయకులు ధ్వజమెత్తారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వంద రోజుల పాలన లో సూపర్ సిక్స్ పథకాలు అమలు పై ప్రజలు నిలదీస్తారని దేవుని పై డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం గల ఏకైక వ్యక్తి చంద్రబాబునే అని విమర్శించారు. శుక్రవారం పత్రికాముఖంగా తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తైన సందర్భంగా ఎక్కడ ప్రజలు నిలదీస్తారని భయంతో కలియుగ దైవం తిరుమల తిరుపతి లడ్డూ తయారీ చేసే నెయ్యిలో కొవ్వు అనే ఓ కట్టు కథను తెరపైకి తెచ్చారని తెలిపారు. ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా.అని ప్రశ్నించారు. వంద రోజుల పాలన లో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రజల ముందు తిరగలేదని, ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై ప్రజలు నిలదీస్తారని దేవునిపై డైవర్షన్ రాజకీయాలు మానుకొని ఇక నైనా పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు తెలపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్చార్జ్ పార్నపల్లి కిషోర్ ,కౌన్సిలర్ కోడి రమణ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు జ్వరాల బారిన పడకుండా ముందస్తుగా దోమల నివారణకు చర్యలు చేపడతామని సంబేపల్లి ప్రాథమిక వైద్యాధికారులు మడితాటి మధుసూదన్ రెడ్డి అంకం సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుద్యాలఉపకేంద్రం పరిధి పెద్ద జంగంపల్లి నాయనవారిపల్లిలో సైనో పైరత్నం స్ప్రే చేపట్టారు. గ్రామాలలో లార్వాలను గుర్తించి నాశనం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ యూనిట్ అధికారులు ప్రసాద్ యాదవ్, జయరామయ్య, సిహెచ్ఓ రాణి, పీహెచ్ ఎన్ పూర్ణమ్మ, సూపర్వైజర్ సదాశివారెడ్డి, కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఎం ఎల్ హెచ్ పి శబ్రీన్ ఏఎన్ఎం విజయదుర్గ ఆశాలు పాల్గొన్నారు.

లయోలా కాళాశాల వాలెంటీర్ల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర–కడప వైవీయూ : పులివెందుల లయోలా కళాశాల వాలంటీర్లు సేవలు ప్రశంసనీయమై నవని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అమల్ రెడ్డి మార్గదర్శకంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కళ్యాణి నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల విద్యార్థుల, అధ్యాపకులు నుంచి పట్టణంలోని పలువురు నుంచి బియ్యం,దాల్, చక్కెర, నూనె, గోధుమ పిండి, బట్టలు, పరిశుభ్రత ఉత్పత్తులు, స్నాక్స్, ఇతర ముఖ్యమైన వస్తువులు సేకరించారు. సేకరించిన వస్తువులను విజయవాడ వరద బాధితులకు చేర్చాలని విశ్వవిద్యాలయానికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా విసి ఆచార్య కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. వెంకట్రామిరెడ్డి వస్తువుల స్వీకరించి వాలంటీర్లను, పి ఓ, కళాశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు, సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ కళ్యాణి, వైవియు సహ ఆచార్యులు డాక్టర్ టి.చంద్రశేఖర్ డా.లలిత,డా. సరిత, వీసీ సీసీ నాగరాజు, అధ్యపకులు డా.దాస్ , పాల్గొన్నారు.

గ్రామ స్థాయి సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర–వేంపల్లి: గ్రామస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. చక్రాయపేట మండలం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నేరుసు పల్లె గ్రామ పంచాయతీ లోని మూలపల్లి, గడ్డంవారిపల్లి , ఎర్రగుడి కల్లూరు పల్లి గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నా యని పాపాగ్ని నదిలో విద్యుత్ మోటార్లు కాలిపోవడం పట్టించుకోకపోవడం వల్ల త్రాగునీటి కొరత తలెత్తిందని ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ప్రతి గ్రామానికి త్రాగునీటి సమస్య గుర్తు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబం ధించి వేంపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ నాలుగు గ్రామాల్లో పర్మినెంట్ భవనాలు లేవని మంజూరు చేయాల్సిందిగా కోరారు. అనంతరం కూటమి ప్రభుత్వం వంద రోజల లో భాగంగా చేసిన మంచిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు ఆవిష్కరించి గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమశేఖర్, తహసిల్దార్ విజాయ కుమారి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర–కొండాపురం: సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల చేత అనిపించుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని జమ్మలమడుగు శాసనసభ్యుడు ఆదినారాయణ రెడ్డి సోదరుడు, మండల ఇంచార్జ్ శివ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఓబన్నపేట సచివాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెలలో ఒక్కొక్కరికి రూ. 7వేలు చొప్పున ఒకే రోజు 65. 18లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయడం దేశంలోనే చరిత్ర అని పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటే జమ్మలమడుగు నియోజకవర్గంలో ఈ వంద రోజుల్లో ఎక్కడా లేని విధంగా తాగునీటి కోసం గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ నాగ ప్రసాద్, గండ్లూరు శంకర్ రెడ్డి, సర్పంచ్ గోపీనాథ్, గోరుశెట్టి బాబు, రెండెద్దుల రామాంజల్ రెడ్డి, వెల్లాల రామ లింగేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పివి నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర–రైల్వేకోడూరు: నియోజకవర్గం పుల్లం పేట మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్ లోని విద్యార్థుల బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ ను తక్షణం సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్ ఎఫ్ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోడల్ స్కూల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్కూల్ లో అపరిశుభ్రం పెరిగిపోయి విద్యార్థు లు ఆనారోగ్య బారిన పడుతున్నారన్నారు.వాటర్ క్యాన్లు పాచితో గారపట్టి ఉన్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల వినియోగంపై క్షేత్రస్థాయిలో ఐఏఎస్ స్థాయి అధికారిచే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి ప్రవీణ్,మండల అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: ప్రతి ఒక్కరూ భాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన భాధ్యత అందరి పైనా ఉందని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురా లు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని ముక్కావారిపల్లి గ్రామపంచాయితీ పరిధిలో జరిగిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

.. మొక్కలు నాటి సంరక్షించాలి

(మొదటి పేజీ తరువాయి) కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున మొక్క నాటడం ఎంతో సంతోష కరమైన విషయమని చెట్టు తల్లిలాంటిదని అన్నారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కకు బాధ్యతగా సంరక్షించాలని అన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఇంటి పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇంజనీరు శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, నగర పాలక సంస్థ, పర్యావరణ శాఖ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

... మార్నింగ్ విజిట్‌లో కమిషనర్ నందన్

(మొదటి పేజీ తరువాయి) తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ, వారు చెప్పిన నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అక్కడ ఉన్న బోర్వెల్స్ మరమ్మతులు చేయించు కోవాలని, ఈ విధంగా నీటి సమస్య నుండి విముక్తి కల్పిం చాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. అలాగే, ఆ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డీసీఎంఎస్ విభాగం భూముల సర్వే చేయించి, వాటికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, ఎలాంటి ఆక్రమణలు ఉన్నా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. అనంతరం నేడు ప్రారంభిస్తున్న టువంటి అన్నా క్యాంటీన్లను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఆ యొక్క పనులను పరిశీలించారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: పర్యావరణ పరిరక్షణకు అమ్మ పేరుతో మొక్కలు నాటడం మన అందరి బాధ్యత అని ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు .శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నారాయణరెడ్డి పల్లె గ్రామం ఎర్రగుంట్ల వద్ద బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద,మొక్కలు నాటారు .ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వాహనాల వినియోగం ఎక్కువ కావడంతో వాతావరణ కాలుష్యం రోజురోజుకు పెరిగి పోతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మానవ మనుగడ కష్టతరంగా మారుతుందని తెలిపారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవీంద్ర, ఏపిఎం రెడ్డి జవహర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం విజయోత్సవ కార్యక్రమంలో భారీ కేక్ కటింగ్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్, బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ కడప జిల్లా నియోజక వర్గంలోని నాయకులు పాల్గొన్నా రు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

విశాలాంధ్ర–పీలేరు: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని స్వచ్ఛతా హి సేవా కార్యక్ర మంలో కె.వి పల్లి మండల టిడిపి నేత రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరీ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కే పల్లి మండలంలోని వగళ్ల ఏపీ. మోడల్ పాఠశాల నందు ఉపాధి హామీ సిబ్బంది అధ్యక్షతన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఇంటికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ,పంచాయతీ సెక్రటరీ గీత,ఈఓఆర్ డి. గఫుర్, ప్రిన్సిపాల్, ఉపాధి హామీ ఏపీఓ, సిబ్బంది ,మరియు టిడిపి నేతలు యర్రం రెడ్డి, పాల్గొన్నారు.



బిఎస్పీ ర్యాలీపై కేసు నమోదు దళితుల అణచివేతలో భాగమే

బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి : బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో పెరియార్ జయంతి సందర్భంగా చేపట్టిన ర్యాలీకి మొదట డిఎస్పి అనుమతి ఇచ్చి ర్యాలీ ప్రారంభమయ్యే ముందు అనుమతి రద్దు చేసి అనంతరం బిఎస్పీ నాయకుల పై కేసు నమోదు చేయడం దళితులను అవమానపరచడమేనని డీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ పెరియార్ లాంటి మహనీయుని జయంతిని జరుపుకుంటే కేసు నమోదు చేయడమంటే టిడిపి ప్రభుత్వం అలాగే డిఎస్పి దళిత వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతూ, వారిని అణిచివేసే కుట్ర చేస్తున్నారన్నారు. మదనపల్లి లో ఊరేగింపుల పేరుతో తెలుగుదేశం పార్టీ నాయకుల ఫోటోలు పెట్టుకుని గంటలకొద్దీ ఊరేగింపులు చేస్తూ ఉంటే కనపడని ట్రాఫిక్ ఈరోజు బిఎస్పీ తమ మహనీయులు జయంతులు జరుపుకోవడంతో వచ్చిందా అని ప్రశ్నించారు. దీనికి డిఎస్పి కొండయ్య నాయుడు సమాధానం చెప్పాలన్నారు. దళితులను ఉద్ధరిస్తామని గతంలో చెప్పిన టిడిపి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపైన విపరీతంగా దాడులు చేస్తోందన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో దళితులపైన చేసిన దాడులు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రమణ, బాలాజీ, గంగాధర్, చంద్ర, మల్లికార్జున, దంపెట్ల శివ, మహేష్, గూడుపల్లి శివ, అరుణ్, ప్రశాంత్, సంధ్య, కన్నయ్య, రెడ్డెప్ప, సారథి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట

కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి

విశాలాంధ్ర-మదనపల్లి : పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్లు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం చేశారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ -2024లో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నారు. పంచాయతీ పరిధిలో అధిక సంఖ్యలో మొక్కలు నాటి పరిరక్షించి తద్వారా పర్యావరణాన్ని పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాలుష్య రహిత పంచాయతీగా కురవంకను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పంచాయతీ అభివృద్ధిలో అధికారుల సహకారం మరువలేనిదని,స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షబానా, బోయపాటి మురళి, వార్డు మెంబర్ నాగరాజు, శీనా మరియు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేత

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్లు సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు ఏంసిఏ మొదటి సంవత్సరము చదువుతున్న 5 మంది విద్యార్థులకు హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ , పరివర్తన్ యొక్క ప్రోగ్రామ్ (మెరిట్-కమ్-నీడ్ బేస్డ్) స్కాలర్షిప్ లు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం హెచ్ డి ఎఫ్ సి వారు విద్యార్థుల మెరిట్ ను దృష్టిలో ఉంచుకొని ఈ స్కాలర్షిప్లు అందజేసినట్లు ఆయన అన్నారు. దొడ్ల దీప్తి, నాదెండ్ల గిరి, ఏర్వ వెంకట తరుణ్, బి సహిత మరియు కంసల సంధ్యా రాణిలు స్కాలర్షిప్లు పొందిన విద్యార్థులలో ఉన్నారని, వీరికి ఒక్కొక్కరికి 35000 చొప్పున స్కాలర్షిప్ అందజేసినట్లు ఆయన అన్నారు. స్కాలర్షిప్లు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరి మెరిట్ యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి తదితరులు అభినందనలు తెలియజేసారు.

పెండింగ్లోఉన్న వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర- పీలేరు : ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయ్ కార్మికులకు 2023 నవంబర్ నుంచి నేటి వరకు జీతాలు చెల్లించలేదని, జీతాలు చెల్లించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, కార్మికులకు చెల్లించాల్సిన 11 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులులు డిమాండ్ చేశారు. ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయ్ కార్మికులు జీతాలు చెల్లించాలంటూ శుక్రవారం డిఈ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 12 సంవత్సరాలుగా ఝరికోన ప్రాజెక్టు పరిధిలో వాటర్ సప్లయ్ కార్మికులు 40 మంది దాకా పనిచేస్తున్నారని వారికి చెల్లించాల్సిన వేతనాలు నెలనెలా సక్రమంగా చెల్లించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజక వర్గ కార్యదర్శి నర్సింహులు, కార్మికులు గుర్రప్ప,ఆనంద కుమార్, రామాంజులు,రవి, నాగరాజు, మురళి,శివ భరత్ రెడ్డి, సుధాకర్,యర్రయ్య, భాస్కర్ రెడ్డి,గురునాథ తదితరులు పాల్గొన్నారు

గంగమ్మ హుండీ ఆదాయం రూ.1,65,085లు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి హుండీ ఆదాయం 1,65,085 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్దన్ అధ్యక్షతన శుక్రవారం హుండీ లెక్కింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.హుండీ ఆదాయం రెండు నెలలకు సంబంధించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, జెఆర్ మధుసూదన్ రెడ్డి, మార్కండేయ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం

నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినట్లు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని సచివాలయ సభ భవనం వద్ద మండల అధ్యక్షురాలు రమాదేవి, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో సుజాతమ్మ, సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ నందగోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా రితీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల తెలుగుదేశం పార్టీ పరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాసిల్దార్ రవిశంకర్, ఏపిఎం సురేష్ బాబు, ఏపీవో జై చంద్ర, ఈఓపీ సుధాకర్ , ఏవో భాస్కర్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య , ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి బుషి కేశవ లతో పాటు అధికారులు. గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఖాజీపేట : తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖాజీపేట మేజర్ పంచాయతీ సెక్రటరీ రమణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా "తల్లి పేరు మీద చెట్టు" కార్యక్రమం ఖాజీపేట గ్రామ పంచాయతీ నందు ఈరోజు ఖాజీపేట సచివాలయం-2 వద్ద నిర్వహించడం జరిగింది. అదే విధంగా జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ నందు స్వచ్ఛత పైన మూడు ఈవెంట్స్ క్విజ్ కాంపిటీషన్, మ్యూజిక్/సింగింగ్, స్వచ్ఛత సంవద్ నిర్వహించి ప్రైజ్ మనీ మొదటి బహుమతి 500 రూపాయలు, రెండవ బహుమతి 300 రూపాయలు, మూడవ బహుమతి 200 రూపాయలు ఇచ్చి పిల్లలను కూడా స్వచ్ఛత వైపు ప్రోత్సహించడంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రమణారెడ్డి మాట్లాడుతూ మొక్కల వలన ప్రాణవాయువు లభిస్తుందని పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. ప్రతీ వ్యక్తి తల్లి రుణం తీర్చుకోవాలని భావిస్తారని, అలా భావించే వారంతా తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొనిజయప్రదం చేయాలన్నారు. తల్లి మనకు ప్రాణం ఇస్తుందని, మనం చెట్లను రక్షిస్తే మనకు నిత్యం ప్రాణవాయువును అందిస్తాయన్నారు.

స్వచ్ఛహి సేవ అంశంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-సుండుపల్లె :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుండుపల్లి గ్రామీణ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న స్వచ్ఛహి సేవ కార్యక్రమం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో హై స్కూల్ విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. వీరిలో మొదటి బహుమతి వెంకట శృతి ఇంటర్, రెండవ బహుమతి షేక్ రిజ్వా పదవ తరగతి,మూడవ బహుమతి శివ నందిని ఇంటర్ ఫస్టియర్ సాధించడం జరిగింది వీరికి గ్రామీణ బ్యాంకు మేనేజరు వేణు బాబు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయన్న,ఎంఈఓ రవీంద్రనాథ్, వేణు బాబు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ఖాజీపేట: మండల పరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవ ని ఖాజీపేట సిఐ మోహన్ తెలిపారు . శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను ఖాజీపేట సీఐ ఆర్.మోహన్ పట్టుకున్నారు. ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచా రం రావడంతో ఖాజీపేట పంచాయతీ పరిధిలోనే ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నామన్నాని సిఐ తెలిపారు. ట్రాక్టర్ యజమాని దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదుచేసినట్లు పేర్కొన్నారు.

క్రీడాకారుల ఎంపికలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్కూల గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు సంబందించి అండర్ 14, అండర్17 బాలుర, బాలికల క్రీడాకారుల ఎంపిక స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈఎంపికలు నేడు కూడాకొన సాగనున్నాయి. స్థానిక జిల్లాపరిషత్ బాలుర, బాలికల, పోట్లదుర్తి, చిలమకూరు జిల్లా పరిషత్పాఠశాలలతో పాటుప్రైవేటు పాఠశాలలో విజ్ఞాన్ విద్యానికేతన్, సెయింట్ థామస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ఎంపికల్లోపాల్గొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శివప్రసాద్తోపాటు నాగార్జున, లక్ష్మీ, రాజేశ్వరి,మంజుల,ప్రతాప్ పాల్గొన్నారు.

నాలుగు ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని రాయవరం సెక్షన్ ముడుంపాడు బీటు వానుబండ ప్రదేశములో తనిఖీ చేస్తుండగా ఒక వాహనము ఫోర్డ్ ఫిగో ఏపీ 02 ఏజె 8126 వస్తుండగా ఆపినాకూడా అతివేగంగా వెళ్లడంతో అనుమానం వచ్చి సిబ్బంది వెంబడించగా అందులోని ఒక ముద్దాయి పారిపోగా ఒక ముద్దాయి శివకుమార్ తమిళనాడు రాష్ట్రం,తిరుపత్తూరు,కు చెందిన స్మగ్లర్ ను అదుపులోకి పారిపోయిన వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని సనిపాయ రేంజి అధికారి వై. సి. రెడ్డి తెలిపినారు అందులోని 4 ఎర్రచందనం దుంగలు పట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు వీటి విలువ దాదాపు 4 లక్షలు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రాయవరం డీఆర్ఓ రమేష్ బాబు, ముడుంపాడు బీట్ ఎఫ్బీఓలు అంజనస్వామి, బి.లక్ష్మి ప్రసన్న, లీలాహరి,బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య పూర్వ విద్యార్థికి చేయూత

విశాలాంధ్ర-మదనపల్లె: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, ఆదిత్య హెల్పింగ్ హాండ్స్ మరియు ఆదిత్య అల్యూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న పూర్వ విద్యార్థి టీ వేదానంద్ కి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రస్తుతం వేదానంద ఎస్టీ జాన్స్ మెడికల్ హాస్పిటల్ బెంగళూర్ నందు బ్లడ్ క్యాన్సర్ కి చికిత్స పొందుతున్నాడు. ఈ చికిత్సకు సుమారు నాలుగు లక్షల వరకు ఖర్చవుతుందని మరియు వ్యాధి తీవ్రతను బట్టి ఖర్చు పెరిగే అవకాశం ఉందని అని డాక్టర్లు తెలిపారు. అందులో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి, చైర్మన్ ఆర్ రామ్మోహన్ రెడ్డి మరియు ప్రెసిడెంట్ ఎం. నాగ మల్లారెడ్డి 50వేల రూపాయలు చెక్కుని వేదానంద తండ్రికి అందజేశారు.

మున్సిపల్ ఆర్వోగా విజయ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె మున్సిపల్ రెవెన్యూ ఆఫీసరుగా దోగుపర్తి విజయకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా కమిషనర్ కే.ప్రమీలకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గుడివాడ మున్సిపాలిటీలో ఆర్.వోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై మదనపల్లి మునిసిపాలిటీ రావడం జరిగిందన్నారు. మదనపల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి,మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారులతో కలిసి సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. నూతన ఆర్.వోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమారు కు కమిషనర్ కె.ప్రమీల, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు

విశాలాంధ్ర-పీలేరు: కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన పీలేరులో స్థానిక పంచాయతీ కార్యాలయంలో మొదలుకొని ప్రజావేదిక, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్ర మాలతో పాటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పీలేరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శివాజీ నగర్‌లో వైవియు సేవలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన యూనివర్సిటీ వాలంటీర్లు పెండ్లిమర్రి మండలంలోని శివాజీ నగర్ లో స్వచ్ఛత సేవలను నిర్వహించారు ఎన్ఎస్ఎస్ యూనిట్ - 9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఈ కార్యక్రమాలు జరిగాయి. ఎన్ఎస్ఎస్ వైవియు సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారమని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని ప్రతి ఒక్కరూ ఇంటి పెరట్లో, రహదారి ఇరుపక్కల మొక్కలు నాటాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలు నాటాలనారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.ప్రభుత్వ స్థలాలలో, కార్యాలయంలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, రజనీష్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఉపాధి హామీ సిబ్బంది

విశాలాంధ్ర-పీలేరు: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పీలేరు మండలం బోడుమల్లి వారి పల్లి పంచాయతీలో సచివాలయం నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎంపీడీవో ఉపేంద్ర కుమార్ రెడ్డితో పాటు ఉపాధి హామీ పథకం ఏపీఓ మహేష్,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

కడప నగరంలో మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అతి తక్కువ ధరకు పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని.. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కడప నగరంలోని జెడ్పి కార్యాలయం, పాత బస్టాండు, మున్సిపల్ కార్యాలయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రారంభించారు. డిఆర్వో గంగాధర్ గౌడ్, కెఎంసి కమీషనర్ వై.ఓ. నందన్ లతో కలిసి.. క్యాంటీన్ లలో భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆకలి అవస్థలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో దశలవారీగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోం న్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీను స్థానిక పేదలకు కాకుండా జిల్లా నుండి వివిధా అవసరాల నిమిత్తం కడపకు వచ్చే పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడనున్నాయన్నారు. ఇప్పుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించడంపై ఎంతో మంది హర్షం వ్యక్తం చేస్తున్నారని.. రానున్న రోజుల్లో మరిన్ని క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైవీయూలో రూసా ప్రాజెక్టు ఫెలోల నియామకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ముగ్గురు ప్రాజెక్ట్ ఫెలోలను నియమించింది. మెటీరియల్స్ సైన్స్ నానోటెక్నాలజీ ప్రొఫెసర్ ఆచార్య ఎం.వి.శంకర్, సహ ఆచార్యులు డా.ఎస్.ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ మమత కుమారి మార్గదర్శకంలో కె.బాలసుబ్బారావు, కేదారేశ్వర్, వి.సంతోష్‌లను ప్రాజెక్టు ఫెలోలుగా నియమిస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి, కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి నియామకపు పత్రాల అందజేశారు. నాణ్యమైన పరిశోధనలు, పత్రాలు రూపకల్పన జరగాలని వారికి సూచించారు. రూసా డైరెక్టర్ టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రూసా 2.0 మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రాజెక్ట్‌కు వైవియా రూ.10 లక్షలు మంజూరు చేశామన్నారు. నాణ్యమైన పరిశోధనల కోసం కృషి జరగాలన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమిషనర్ నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ వై.ఓ.నందన్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు పారిశుద్ధ విభాగ అధికారులతో కలిసి సందర్శించారు.రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో రోడ్ల సౌకర్యాన్ని సజావుగా నిర్వహించడానికి శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ, వారు చెప్పిన నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అక్కడ ఉన్న బోర్వెల్స్ మరమ్మతులు చేయించుకోవాలని, ఈ విధంగా నీటి సమస్య నుండి విముక్తి కల్పించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. అలాగే, ఆ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డీసీఎంఎస్ విభాగం భూముల సర్వే చేయించి, వాటికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, ఎలాంటి ఆక్రమణలు ఉన్నా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. అనంతరం నేడు ప్రారంభిస్తున్న టువంటి అన్నా క్యాంటీన్లను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఆ యొక్క పనులను పరిశీలించారు.

చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

డా.జీలాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కలియుగ వైకుంఠంగా భావించే తిరుపతి లోని తిరుమలేశ్వర స్వామికు సంభందించి పరమ పవిత్ర ప్రసాదాన్ని తయారు చేయడంలో ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా కల్తి పదార్థాలను వైకాపా పాలనలో వినియోగించడం క్షమించరాని నేరం వైష్ణవాలయాల ప్రత్యేకత నాన్యమైన రుచికరమైన పౌష్టికమైన ప్రసాదం భక్తులకు ప్రసాదించడం, అలాంటిది భక్తుల మనోభావాలను బేఖాతరు చేస్తు సామర్థ్యం లేని ప్రైవేటు ట్రేడర్లకు పని అప్పగించి ఈ అపచారానికి కారకులయ్యారు. గత 5 సంవత్సరాల వైకాపా పరిపాలనను పరిశీలిస్తే తెలుగు భాషపైన దాడి, తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు విఘాతం, తెలుగోడి రాజధాని దేవతల రాజధాని అమరావతిను నిర్వీర్యం చేసి తెలుగు సమాజంపైన ముప్పేటి దాడి చేశారు. ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పిన ఇంకా వైకాపా తీరు మారకపోవడం గమనార్హం. ఈ దుశ్చర్యకు కారకులైనవారిని కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం శిక్షపడే విధంగా సమగ్ర విచారణ చేపడుతుందని తెలిపారు.

వరద బాధితులకు గొల్లపల్లి విద్యార్థుల విరాళం

సేవా దృక్పథంతో స్ఫూర్తినిచ్చిన చిన్నారులు

విశాలాంధ్ర- నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధి గొల్లపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పలువురికి మార్గదర్శకంగా సేవా దృక్పథంతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం వెయ్యి రూపాయల విరాళాన్ని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో -1 లంకా నాగయ్య, ఎంఈవో- 2. సి.ఆర్. అనంతకృష్ణ లు మాట్లాడుతూ చిన్నారులకు సేవ చేయాలనే ఆలోచనతో వరద బాధితులకు అండగా నిలవాలని ముందడుగు వేయడం గొప్ప విషయమని అన్నారు. వారి చేతులు చిన్నవే కానీ సాయం చేయాలనే మనసు మాత్రం చాలా గొప్పదని అన్నారు. సేవాభావంలో చిన్నారులు ఎందరికో స్ఫూర్తి అని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర బాబు, ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరి, విద్యార్థుల సేవ గుణాన్ని అభినందించారు.

కూటమి ప్రభుత్వం పరిపాలనపై హడావుడి చేస్తున్నారు

పి.రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎక్కడా లేని విధంగా ఏమీ చేయక పోయినా చేసినట్టు మభ్యపెట్టడం చంద్రబాబుకే చెల్లు అని వైఎస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రజలు నిలదీసే సమయం వచ్చిందన్నారు. అలాంటిది ఉంటే ఆయనే సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పులి సునీల్ కుమార్, పాక సురేష్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : శుక్రవారం హెూచిమిన్ భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)కడప జిల్లా 20వ మహాసభల పోస్టర్ ,విడుదల చేశారు,మాజీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శివశంకర్, గుజ్జుల వలరాజు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని ప్రధానంగా జీవో నెంబర్ 107 108, మెడికల్ విద్యాకు సంబంధించి తీవ్ర అన్యా యం జరుగుతున్నదని, ప్రధానంగా పులివెందుల మెడికల్ కళాశాలపై సీట్ల ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లీలా కృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు డి.అఖిరా నందన్, తేజ నగ ఉపాధ్యక్షులు చంద్ర వంశీ నగర నాయకులు మహేష్ ,గణేష్, మహేష్ యాదవ్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నా కాంట్యీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేద వాడికి పట్టెడు అన్నం పెట్టడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు శుక్రవారం నాడు పట్టణంలోని విజయ్ కుమార్ సర్కిల్ వద్ద అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం భోజనాల నాణ్యతపై అక్కడ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని, రూ.15 రూపాయలకే మూడు పూటల భోజనం దొరికే ఏకైక చోటు అన్నా క్యాంటీన్ మాత్రమే అనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కమీషనర్ రఘునాధ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది ముంచే ప్రభుత్వం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: చంద్రబాబు నేతృత్వం లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిందని, తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ముఖ్య మంత్రి, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు సొంత డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదమన్నారు. వాస్తవానికి ఇది ముంచే ప్రభుత్వమని ఎద్దేవాచేశారు. గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారం లోకి వచ్చేందుకు సూపర్ 6 హామీలు ప్రధాన కారణమని, అధికారం లోకి వచ్చి 100 రోజులయింది. సూపర్ 6 హామీలలో సామాజిక ఫించన్లు పంపిణీ తప్ప మిగతా 5 హామీలు అమలు కావడం లేదన్నారు. యువతకు సంబంధించి నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అమలు కావడం లేదని తెలిపారు. విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయకుండా 10 లోపు విద్యార్థులు వుండే దాదాపు 5వేల స్కూల్లను మూసి వేయాలనుకోవడం దారుణమన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని విమర్శించిన టిడిపి ఈ 100 రోజుల్లో 25 వేల కోట్ల రూపాయలు అప్పు చేయడం విడూరం. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లు అన్న చందంగా పాలన ఉందన్నారు. ఇప్పటికైనా గురజాడ సూక్తిని బాబు ప్రభుత్వం పాటించడం మంచిదని, లేకపోతే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే బాబు ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు.

చంద్రబాబు వందరోజుల పాలనకు జనం జేజేలు

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు వంద రోజుల పాలనకు జనం జేజేలు పలుకుతున్నారని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రశంసించారు. వేంపల్లె మండల పరిషత్ సభాభవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం అను కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్‌సి క్స్ ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు మొదట ఐదు వాటిపై సంతకం చేసి వాటిని దిగ్విజయంగా అమలు చేశారన్నారు. అధికారం చేపట్టి వంద రోజులలోనే ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునే అన్నారు. సామాజిక భద్రతా పింఛన్ విషయంలో రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచారని, అంతే కాదు అంతకు హామీనిచ్చేనాటికి మూడు నెలల పెంపు వెయ్యి రూపాయలు అంటే మూడు వేలు మొత్తం ఒకేసారి రూ.7వేలు పింఛన్ అందివ్వడంతో అవ్వా తాతలు ఎంతో సంతోషంగా ఉన్నా రని, ఆ తర్వాత పెంచిన రూ.4వేల పింఛన్ కూడా ఇంటి వద్దకే అందజేస్తుండటం పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తోం దన్నారు. ఇక అనుకోకుండా వచ్చిన వరదల కార ణంగా అతలాకుతలమైన విజయవాడను అనతికాలంలోనే చక్కదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో నిలిచారన్నా రు. చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు ప్రారంభం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తదితర కార్యక్రమాలపై ప్రజలకు ఆయన క్షుణ్ణంగా వివరించారన్నారు.

సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ: భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సంక్షేమం పేరుతో వైసిపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని కన్నెల్లూరు సచివాలయం పరిధి నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల్లోనే పాలను గాడిలో పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అవ్వ తాతలకు పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి రూ. 4000 ఇవ్వడం జరిగిందన్నారు. పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నెలకొల్పడం ద్వారా ఐదు రూపాయలుతోనే ఆకలి తీర్చి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో పనులు వేగవంతంతో జరుగుతున్నాయని అన్నారు. జమ్మలమడుగు అభి వృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంద న్నారు. రానున్న రోజుల్లో స్టీల్ ప్లాంట్, సిమెంట్ కర్మాగాంము, సోలార్ ప్రాజెక్టులు మరియు నేషనల్ హైవేలు వస్తున్నాయన్నారు. జమ్మలమడుగు ప్రాంతానికి పరిశ్రమలు రావడం వలన నిరుద్యోగ యువకులకు ఉద్యోగా అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,9 వార్డు కౌన్సిలర్ శివారెడ్డి, జింబాపురం రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నవనీష్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, మున్సిపల్ అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

లడ్డు వేలం రూ.1,16000

విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని మృత్యుంజకుంటలో రాజుల వీధిలోని వినాయకుని విగ్రహం వేలంపాటలో 22 కేజీల లడ్డు దక్కించుకున్న కూనపులి రఘురాం నాయుడు చిన్న కుమారుడైన కూనపులి రాజ్ కుమార్ నాయుడు 1,16,000.పాటలో దక్కించుకున్నారు. అభినందనలు తెలిపినవారిలో అన్నలు రామకృష్ణ నాయుడు, రమేష్ నాయుడు, అబ్బరాజు ప్రభాకర్ రాజు, మదన్ మోహన్ రాజు,నరేష్ రాజు కుటుంబ సభ్యులు తెలిపారు.

పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే బాబు లక్ష్యం

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: అరాచక పాలనతొలగిపోయి అభివృద్ధి సంక్షేమ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆవిర్భ వించి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా చంద్ర బాబు నాయకత్వంలో సంక్షేమానికి ప్రజలందరికీ సంక్షేమం అందించే విషయంలో "వంద" నాలు తెలియజేస్తున్నామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన అంటే ప్రజలపై భారాలు మోపకుండా వారికి సంక్షేమ అందజేస్తూ ప్రతి కుటుంబం యొక్క బాధ్యతను ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని పాలన చేయడమేనని, ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అలాంటి పాలనే కొనసాగుతుందని భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రం ప్రపంచ పటంలో నిలవబోతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. చంద్రబాబు నాయకత్వం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమాలు అందజేస్తూ,ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశా లు కల్పించేందుకు మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని విధాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 100 రోజుల పాలనలో ప్రణాళికలు సిద్ధం చేశామని అతి త్వరలోనే ఆంధ్రప్రదేశ్లో మొదలయ్యే సంక్షేమ ఫలితాలను దేశం మొత్తం అనుసరించేలా పాలన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గు బాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సిద్ధవటం, వీరబల్లి, మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, భానుగోపాల్ రాజు, బిజెపి నాయకులు చమర్తి మహేష్ రాజు, వినోద్ కుమార్ రాజు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్ మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, భాకరాపేట ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు,వీరబల్లి అమరేశ్వర రాజు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,జీ.వీ సుబ్బరాజు, నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం: జనసేన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల క్రీడామైదానం ప్రహరీ గోడచుట్టూ శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్నిచేపట్టారు. ఈసందర్భంగా జనసేన పార్టీ నియోజక వర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఆయనపిలుపు నిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు దేశీయ మొక్కలైన వేప, నేరేడు, జామ, ఉసిరి, చింత మొక్కలను నాటడం జరుగు తోందని జగదీష్ వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారి శివప్రసాద్, పాఠశాలప్రధానో పాధ్యాయురాలు వసుంధరాదేవి, ఉపా ధ్యాయులు మంజుల,శశికళ, జనసేన శ్రేణులు ధీరజ్,పవన్‌కల్యాణ్, సురేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్సార్ పార్టీ నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూర్ రసూల్ ఆధ్వర్యంలో విజయవాడలో సంభవించిన వరదలు వల్ల నష్టపోయిన నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయుటకు శుక్రవారం వైసీపీ శ్రేణులు పులివెందుల నుండి నిత్యవసర సరుకులు తీసుకుని విజయవాడకు తరలివెళ్లారు. ఈవాహనాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూర్ రసూల్ తో పాటు మాజీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వాల్మీకి కార్పోరేషన్ మాజీ డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ,కిషోర్, సోపాలా పాల వీర, మైనార్టీ నాయకుడు నూరుల్లా, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైయస్ఆర్సీపీ నాయకుడు మౌళి పట్టణ దూదేకుల సంఘం అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు